# PITHAPUR RAJAH'S GOVERNMENT COLLEGE(A) KAKINADA

# BA SPECIAL TELUGU

# IV SEMESTER

# PAPER 10

# TELUGU NATAKAM

# తెలుగు నాటకం

**1.1. తెలుగు నాటక పరిణామాన్ని గూర్చి రాయండి.**

**(లేదా)**

**తెలుగు నాటకరంగ సాహిత్య వికాసాన్ని వివరించండి.**

జ|| ఆధునిక సాహిత్య ప్రక్రియల్లో నాటకం ఒకటి. సంస్కృతంలోని దశవిధ రూపకాల్లోని నాటకానికి, దీనికి సంబంధం లేదు. ఇది ఆధునిక ప్రక్రియ నాటకంలో కథా పాత్రలు ఉంటాయి. పాత్రలే కథను నడిపిస్తాయి. ప్రాచీనాంధ్ర సాహిత్యంలో నాటకానికి ప్రాధాన్యత లేదు. కాని 19వ శతాబ్దిలో పాశ్చాత్యుల, పార్శీల నాటక ప్రభావంతో తెలుగు నాటకం ప్రారంభమయింది. 1860 నుండి 2000 వరకు ఉన్న తెలుగు నాటక పరిణామాల్ని వికాసాన్ని పరిశీలించడానికి విమర్శకులు దీన్ని ఆరు దశలుగా విభజించారు.

1.ప్రారంభ దశ : కోరాడ రామచంద్రశాస్త్రి రచించిన మంజరీ మధుకరీయ మనే నాటకం తెలుగులో మొదటి నాటకంగా భావిస్తున్నారు. తరువాతి కాలంలో అనువాద నాటకాలు వచ్చాయి. కొక్కొండ వెంకటరత్నం పంతులు సంస్కృతం నుంచి 'నరకాసుర విజయవ్యాయోగము' అనువదించగా వావిలాల వాసుదేవశాస్త్రి ఆంగ్లం నుంచి తేటగీతుల్లో జూలియస్ సీజర్ నాటకాన్ని, ఒక సాంఘిక నాటకాన్ని అనువదించారు. ఆయనే భవభూతి ఉత్తర రామచరిత్రను కూడా సంస్కృతం నుండి అనువాదం చేశారు. కందుకూరి సంస్కృతాంగ్ల భాషల నుండి అనువదించిన రత్నావళి, అభిజ్ఞాన శాకుంతలము, చమత్కార రత్నావళి అనే నాటకాల్లో రెండు నాటకాలు ప్రదర్శింపబడ్డాయి. కందుకూరి ప్రహసనమనే ప్రక్రియను కూడా

ఆరంభించారు. ఈ యుగంలో ఆంధ్ర నాటక పితామహులుగా ప్రసిద్ధి చెందిన ధర్మవరం రామకృష్ణమాచార్యులు, ఆంధ్ర చారిత్రక నాటక పితామహులుగా ప్రసిద్ధి చెందిన కోలాచలం శ్రీనివాసరావుగారు ఉన్నారు. ధర్మవరం వారి సారంగధర తెలుగులో మొదటి విషాదాంత నాటకం, చిలకమర్తి, పానుగంటి వారి నాటకాల్లో భక్తి, హాస్యం, సంఘసంస్కరణ కనిపిస్తాయి. ఈ యుగంలోని నాటకాల్లో సంఘసంస్కరణ దృక్పథం ప్రధానంగా కనిపిస్తుంది.

2. వికాస దశ : జాతీయోద్యమం, సంఘసంస్కరణ, హేతువాదం ఈ మూడు ప్రజల్లో ఉత్తేజాన్ని, చైతన్యాన్ని కలిగించడంలో ఈ యుగంలోని నాటకాల్లో ఈ విషయాలు ప్రతిబింబించాయి. సామాజిక ప్రయోజనం భాషా సంస్కరణ దృష్టితో గురజాడ 'కన్యాశుల్కం' రచించగా వేదం వారు పాత్రోచిత భాషలో ప్రతాపరుద్రీయము రచించారు. తిరుపతి వేంకట కవుల 'పాండవోద్యోగ విజయాలు, బలిజేపల్లి సత్యహరిశ్చంద్ర నాటకాలు పల్లెల్లో, పట్టణాల్లో, విశేషంగా ప్రదర్శింపబడ్డాయి. త్రిపురనేని రామస్వామి హేతువాద దృక్పథంతో కాళ్ళకూరి నారాయణరావు సంఘసంస్కరణ దృక్పథంతో, రామరాజు పుండరీకాక్షుడు, దేశభక్తి ప్రపూరితంగా నాటకాలు రచించారు. దువ్వూరి రామిరెడ్డి, సోమరాజు రామానుజరావు, విశ్వనాథ, శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి, ఉన్నవ లక్ష్మీనారాయణ గొప్ప నాటకాలు రచించారు.

3. వైవిధ్య దశ : నాటక రచన, ప్రయోగాలలో వైవిధ్యం కలిగిన దశ ఇది.

బళ్ళారి రాఘవ నాటకరంగంలో స్వభావవాదం ఉండాలని, నాటక ఇతివృత్తాలు, సాంఘికమైనవిగా ఉండాలని స్త్రీపాత్రలను స్త్రీలే ధరించాలని, పద్యాలను భావయుక్తంగా చదవాలని క్రొత్త సూచనలు చేశారు. 1929లో స్థాపించబడిన ఆంధ్ర నాటక కళాపరిషత్తు రాఘవ సంస్కరణలను ఆమోదించింది. ఈ ఆలోచనలలో

రాజమన్నార్ “తప్పెవరిది’ అనే నాటకాన్ని రచించి, ప్రదర్శించి విజయం సాధించారు. ఈ కాలంలో పద్యనాటకాలు వెనుకబడి హేతువాదా, దేశభక్తి, చారిత్రకాలకు సంబంధించిన నాటకాలు వచ్చాయి.

త్రిపురనేని రామస్వామి చౌదరి, ముద్దుకృష్ణ, అమంచర్ల గోపాలరావు, చలం హేతువాదంతోను, విశ్వనాథ, వేలూరి చంద్రశేఖరం, ముత్తరాజు సుబ్బారావు, సురవం ప్రతాపరెడ్డి చారిత్రక విషయాలతోను, గ్రంథి వెంటకరాయ గుప్త ఆంధ్రోద్యమంతోను, తాండ్ర సుబ్రహ్మణ్య శాస్త్రి, రామరాజు పుండరీకాక్షుడు అంటరానితనం నిర్మూలన కోసం, మల్లాది అవధాని, బళ్ళారి రాఘువ తదితరులు స్త్రీ సముద్ధరణ కోసం నాటకాలు రచించారు. మార్క్స్, ఫ్రాయిడ్ సిద్ధాంతాలలో చలం, రాజమన్నారు, ముద్దు కృష్ణ జి.వి. కృష్ణారావు, నార్ల, తదితరులు నాటక రచన చేసారు.

4.అభ్యుదయ దశ : ఈ దశ నాటకరంగానికి స్వర్ణయుగం. దీనికి మార్గదర్శకుడు ఆత్రేయ. రరెండవ ప్రపంచ యుద్ధం ముగియటం, జాతీయోద్యమం, విద్యాభివృద్ధి, ప్రజల్లో వచ్చిన మానసిక ఔన్నత్యం మార్క్సిజం మొదలైన కారణాల వలన ప్రజలు వివేక వంతులర్యారు. ఆంధ్రనాటక కళాపరిషత్తు పునరుద్ధరణ, ప్రజల నాట్యమండలి స్థాపన వలన అనేక నాటికలు, నాటకాలు రచింపబడ్డాయి. సాంఘిక సమస్యలు ఇతివృత్తాలయ్యాయి. వీనితోపాటు పౌరాణిక, చారిత్రక, రాజకీయ ఇతివృత్తాలు కల నాటికలు రచింపబడ్డాయి. 1947లో స్వాతంత్ర్యం వచ్చిన నాటి ప్రజల స్థితిగతులు, ఆలోచనా విధానం నాటకాల్లో కనిపించాయి. సామాజిక చైతన్యంలో నాటక రచన చేసిన వారిలో ఆత్రేయ ప్రముఖుడు.

ఈ దశలో జాస్తి వెంటక నరసయ్య, యడ్లపల్లి కోటయ్య, రాజకీయ నాటకాలు వ్రాశారు. మల్లాది, ఆఖ్యాత రామశాస్త్రి, కొప్పరపు సుబ్బారావు పౌరాణిక నాటకాలు, ఆత్రేయ, ఊటుకూరి సత్యనారాయణ తదితరులు చారిత్రక నాటకాలు రచించారు. ఈ కాలంలో సుంకర వాసిరెడ్డి, కొడాలి గోపాలరావు, రావిశాస్త్రి, అనిసెట్టి, పినిసెట్టి, బోయి భీమన్న, షేక్ నాజర్ సాంఘిక ఇతివృత్తాలతో నాటక రచనచేశారు. పాలగుమ్మి పద్మరాజు తమిళం నుండి అనువదించిన రక్తకన్నీరు వేల ప్రదర్శనలు పొందింది. డి.వి. నరసరాజు, బెల్లంకొండ రామదాసు కూడా అనువాద నాటకాలు వ్రాశారు.

5.ఆధునిక ధోరణులు : సాహిత్య పాశ్చాత్య నాటక ప్రభావంతో తెలుగు

నాటకాలపై చూపిన ప్రభావం ఈ కాలంలో ఎక్కువ. నిరుద్యోగ సమస్య లంచగొండితనం. జనాభా సమస్య, ఇతర సాంఘిక సమస్యలు సమాజంలో పెరిగాయి. 1970లో విప్లవ రచయితల సంఘం ఏర్పాటయింది. మావోయిజానికి ప్రాధాన్యం పెరిగింది. ధనం, కులం ప్రధాన పాత్ర పోషించాయి. ఇవన్నీ తెలుగు నాటకాలలో చోటు చేసుకున్నాయి. అంతర్జాతీయ నాటక రంగంలో వచ్చిన అబ్సర్డ్ థియేటర్, ఎక్స్ప్రెషనిజం, ఎపిక్ థియేటర్, మైమ్, సింబాలిక్ థియేటర్ మొదలైన నూతన ప్రయోగాలు వచ్చాయి. నవీన నాటక ధోరణులలో నాటక కర్తలెందరో రచనలు చేశారు.

6.ఆద్యతన యుగం: దీనినే సమకాలిక యుగమంటారు. నిజానికి ఈ దశను

నాటక కళాపరిషత్తుల యుగం అనవచ్చు. ఈ కాలంలో నాటక కళాపరిషత్తు పోటీలు నిర్వహిస్తూ, పల్లెల్లో, పట్టణాల్లో నాటకరంగాన్ని బ్రతికించాయి. ఈ కాలంలో వివిధ

సమస్యలను ఇతివృత్తాలుగా గ్రహించి నాటకకర్తలు ప్రయోగాలతో విజయాలు సాధించారు. దళిత వాదం, స్త్రీవాదం – వీనికి సంబంధించిన దృక్కోణాలు లంచగొండితనం, ఎన్నికల్లో ధన ప్రభావం, వ్యవస్థలోని దిగజారుడు తనం కుటుంబ జీవనంలోని మార్పులు, విద్యావంతులు సంపాదన కోసం విదేశాలకు వెళ్ళడం, దాని పరిణామాలు – ఇలాంటి ఇతివృత్తాలతో నాటక రచన జరిగింది.

నాటక పరిషత్తుల పోటీల కారణంగా నాటికల రచన పెరిగింది. నాటకాలు కూడా అధికంగానే రచింపబడ్డాయి. కె. చిరంజీవి, వి.యస్. కామేశ్వరరావు, అత్తిలి కృష్ణారావు, దాడి వీరభద్రరావు, పాటిబండ్ల ఆనందరావు, పల్లేటి లక్ష్మీకులశేఖరరావు గొప్ప నాటకాలు రచించారు. తనికెళ్ళ భరణి, కె.కె.యల్. స్వామి, ఎం. జయప్రకాష్, దివాకరబాబు, శంకరమంచి పార్థసారథి, జె. సుధాకర్ వంటి రచయితలు ఉత్తమమైన నాటికలు రచించారు.

ఈ విధంగా తెలుగు నాటకరంగం క్రమంగా వికాసం చెందుతూ రచనలోను, ప్రయోగంలోను విశిష్టతను సాధించింది.

.................................

## 2.నాటక రకాలు వర్గీకరణ గురించి విశ్లేషించండి

నాటక రంగం : నాటక రంగం అనేది ఒక ప్రదర్శన కళారూపం. ఒక నిర్దిష్ట ప్రదేశంలోనూ, ఒక వేదికపై ప్రత్యక్ష, ప్రేక్షకుల ముందు నిజమైన లేదా ఊహించిన సంఘటనల అనుభవాన్ని ప్రదర్శించడాన్ని నాటక ప్రదర్శన అంటారు. ప్రదర్శకాలు సంజ్ఞ, ప్రసంగం, పాట, సంగీతం, నృత్యం కలయికల ద్వారా ప్రేక్షకులకు ఈ అనుభవాన్ని తెలియజేయవచ్చు.

1. 1899లో షేక్స్ పియర్ రాసిన హామ్లెట్ పేరుతో కూడిన విషాద నాటకంలో ప్రిన్స్ హామ్లెట్.

2. జర్నీ టు ది వెస్ట్ నుండి పెకింగ్ ఒపేరాలో సన్ వుకాంగ్ పాత్ర.

3. కూతు ప్రారంభ తమిళికంలో ఉద్భవించిన ప్రదర్శన కళ ప్రాచీన భారతీయ రూపం.

ఆధునిక పాశ్చాత్య నాకటరంగం అనేది పునాతన గ్రీకు నాటక రంగం నుండి వచ్చింది. దాని నుండి సాంకేతిక పరిభాష కళా ప్రక్రియలుగా వర్గీకరణ, వాని అనేక ఇతివృత్తాలు, స్టార్ క్యారెక్టర్లు ప్లాట్ ఎలిమెంట్లను అరువు తెచ్చుకుంది. నటుడు ప్యాట్రిక్ హారిస్ (Patrick Harris) నాటకీయత, నాటక భాష, నాటక రచన, నాటక రంగ విశిష్టతను పర్యాయపద వ్యక్తీకరణలుగా నిర్వచించారు. ఇవి సాధారణంగా ఇతర ప్రదర్శన కళలు పాండిత్యం, కళల నుండి నాటక రంగాన్ని వేరు చేస్తాయి.

నాటక రంగాన్ని ఆంగ్లంలో థియేటర్ అని అంటారు. తెలుగు వారి ప్రకారం థియేటర్ అనే పదాన్ని రంగస్థలానికి, సినిమా హాల్ కి రెండింటికి ఉపయోగించినా, రంగస్థలం అంటే నాటకాలు వేసే స్థలం అని, సినిమా హాల్ అంటే సినిమాలు ప్రదర్శించబడే ప్రదేశం అని అర్థం.

ఈ పదం వాస్తవానికి గ్రీకు థియేట్రాన్ నుండి వచ్చింది. తియేట్రాన్ అనగా వీక్షించే ఒక ప్రదేశం అని అర్థం. అమెరికన్ ఇంగ్లీషులో థియేటర్ అనే పదానికి చలనచిత్రాలు ప్రదర్శించబడే ప్రదేశం లేదా ప్రత్యక్ష వేదిక నాటకాలు ప్రదర్శించబడే ప్రదేశం అని అర్థం. బ్రిటీషు ఇంగ్లీషులో థియేటర్ అంటే ప్రత్యక్ష నాటకాలు ప్రదర్శించే ప్రదేశం కొంతమంది ఇంగ్లీషు అమెరికన్ల ప్రకారం Theatre స్పెల్లింగ్ థియేటర్ని ప్రత్యక్ష

నాటకాలు ప్రదర్శించే ప్రదేశం అని, Theater స్పెల్లింగ్ థియేటర్ అంటే చలన చిత్రాలు ప్రదర్శించబడే ప్రదేశం అని అర్థం.

నాటక బృందం అనగా నాటక ప్రదర్శనలను ఇచ్చేందుకు కలిసి పనిచేసే నాటక ప్రదర్శనకారుల సమూహం.

నాటకం రకాలు :

1. వీథి నాటకాలు
2. స్టేజి నాటకాలు
3. రేడియో నాటకాలు
4. పౌరాణిక నాటకాలు
5. సాంఘిక నాటకాలు
6. జానపద నాటకాలు
7. పద్య నాటకాలు
8. మైమ్
9. ఎరియసేషస్ సిద్ధాంతం
10. జీవ నాటకం
11. ఫ్రీజ్ టెక్నిక్
12. ఎక్స్ప్రెషనిజం (లేదా) భావ వ్యక్తీకరణ వాదం.
13. ఎపిక్ థియేటర్ (అలీన నాటక రంగం)

1. వీథి నాటకం : వీథి నాటకం అనునది బహిరంగ ప్రదేశాలు ప్రేక్షకుల నుండి ప్రత్యేక చెల్లింపు లేకుండా కళాకారులు చేసే రంగస్థల ప్రదర్శన. ఈ ప్రదర్శన కళాశాల లేదా విశ్వవిద్యాలయం క్యాంపస్లు, వీథిలో బహిరంగ ప్రదేశాలు ఏవైనా కావచ్చు. ఈ

ప్రదర్శనకారులు ముఖ్యంగా బహిరంగ ప్రదేశాలలో ముఖ్యంగా పెద్ద సంఖ్యలో ఉన్న జన సమూహం గల ప్రాంతాలలో ప్రదర్శనలిస్తుంటారు. వీధి నాటకాలలో ప్రదర్శించే కళాకారులు ఏవైనా రంగస్థల సంస్థలకు చెందిన వారు కానీ, లేదా వారి ప్రదర్శనలను పలువురికి చూపాలనే ఔత్సాహిక కళాకారులు గానీ ఉంటారు. పల్లెల్లో ప్రజలు వినోదార్థం వీధి నాటకాలు వేసే వారు ముఖ్యంగా భారతంలో ప్రధాన ఘట్టాలను ఆడేవారు. వేష ధారణతో, పాటలతో, హావభావాలతో సాగే ఇటువంటి వీధి నాటకాలు ప్రజలనెంతో అలరించేవి నాటక ప్రక్రియల్లో వీధి నాటకం ఒకటి.

2. పౌరాణిక నాటకాలు: పౌరాణిక నాటకాలు పురాణ కథలలోని పాత్రలను రంగస్థలం మీద నటుల ద్వారా ప్రదర్శించే నాటకాలను పౌరాణిక నాటకాలు అంటారు. ఆ కాలంలో సమాజంలో నైతిక విలువలు మానవ సంబంధాలపై అవగాహన కలిగించేందుకు పౌరాణిక నాటకాలు దోహదపడేవి.

3.పూర్వకాలంలో కథాంశాలను పౌరాణిక ఇతిహాసాల నుంచి తీసుకొని హరికథలు, బుర్రకథల ద్వారా అబినయాన్ని అందించే ప్రక్రియ పౌరాణిక నాటకాన్ని రచించి ప్రదర్శించుట. 1895లో సురభి గ్రామంలో చిత్రనళీయం అనే నాటకాన్ని ప్రదర్శించారు.

4.చిలకమర్తి లక్ష్మీ నరససింహం పార్వతీ పరిణయం భాష నాటకాలను సంస్కృతం నుండి అనువదించాడు. కీచక వధ, ద్రౌపది పరిణయం, గయోపాఖ్యానం రచించారు. వేదం వేంకట రాయశాస్త్రి 'ప్రతాప రుద్రీయం', 'బొబ్బిలియుద్ధం', కందుకూరి వీరేశలింగం 'హరిశ్చంద్ర', పానుగంటి వారి 'పాదుకాపట్టాభిషేకం', రాధాకృష్ణ 'విజయ రాఘవం', 'విప్రనారాయణ', 'కంఠాభరణం', తిరుపతి వేంకట కవులు రాసిన 5 నాటకాలలో 'పాండవోద్యోగ విజయాలు', 'కురుక్షేత్రం', బలిజేపల్లి లక్ష్మీకాంతం

'సత్యహరిశ్చంద్ర', ధర్మవరం గోపాలాచార్యులు 'భక్తరామదాసు', ముత్తరాజు సుబ్బారావు 'శ్రీకృష్ణ తులాభారం', ఆవటవల్లి హనుమంతరావు 'మహాకవి కాళిదాసు', తాండ్ర సుబ్రహ్మణ్యం 'శ్రీరామాంజనేయ యుద్ధం' వంటి పౌరాణిక నాటకాలు జనరంజకాలుగా నేటికి పల్లెటూళ్ళలోను ప్రదర్శించబడుతున్నాయి.

5. పద్య నాటకం : తెలుగు భాషకు మాత్రమే స్వంతమైన, మరే ఇతర భాషా సాహిత్యాలలోనూ కానరాని అద్భుత ప్రక్రియ తెలుగు పద్య నాటకం, దాదాపు 125 'ఏళ్ళ చరిత్ర ఉన్న ఈ రంగంలో గురజాడ అప్పారావు కన్యాశుల్కం, చిలకమర్తి లక్ష్మీ నరసింహం పంతులు 'గయోపాఖ్యానం', తిరుపతి వేంకటకవుల 'పాండవోద్యోగ విజయాలు', ఐలిజేపల్లి లక్ష్మీకాంత కవి 'సత్యహరిశ్చంద్రీయం', కాళ్ళకూరి నారాయణరావు ''చింతామణి', 'వరవిక్రయం', 'మధుసేవ', పండిత బళ్ళారి సుబ్రహ్మణ్యశాస్త్రి 'లవకుశ', పానుగంటి లక్ష్మీనరసింహరావు 'కంఠాభరణం', ముత్తరాజు సుబ్బారావు 'కృష్ణతులాభారం' వంటి ఎన్నో అద్భుతమైన నాటకాలు వెలువడ్డాయి. ఎందరెందరో ప్రాతఃస్మరణీయులు అజరామరమైన రచనలు చేశారు. బందా కనకలింగేశ్వరరావు, అద్దంకి శ్రీరామమూర్తి, స్థానం నరససింహారావు, అబ్బూరి వరప్రసాదరావు, పీసపాటి నరసింహమూర్తి, షణ్ముఖ ఆంజనేయ రాజు, ఎ.వి. సుబ్బారావు, డి.వి. సుబ్బారావు వంటి వారెందరో మహానుభావులు తమ గాత్రంతో, నటనతో ఈ పద్య నాటకాలకు జీవం పోశారు.

4. మైమ్ : మైమ్ (మూకాభినయం) అనేది నాటకంలో ఉపయోగించే ఒక ప్రక్రియ. ఒక వ్యక్తికి సంబంధించిన వ్యక్తిగతమైన అలవాట్లు లేదా ఒక చిన్న సంఘటనను మాటలు లేకుండా అభినయం ద్వారా వ్యక్తం చేసేది మైమ్ చేసే కళాకారుడికి నిరాఘాటమైన సృజనాత్మక శక్తి సున్నితమైన పరిశీలనా శక్తి తప్పనిసరిగా ఉండాలి.

ప్రతి కళాకారునికి . మైమ్ కళ అనేది చాలా అవసరం. మైమ్ కళలో శరీరం తేలికవుతుంది. ప్రతి ఒక్కరు తమకు తెలియకుండానే నిజ జీవితంలో మైమ్ కథను పాటిస్తుంటారు.

మైమ్ విధానం : మైమ్ చేసే సందర్భంలో మాటలుగాని, వస్తువుల వినియోగంగానీ తెరవెనక నుండి వ్యాఖ్యానంగానీ ఉండదు.

5. ఎలియనేషస్ సిద్ధాంతం (Alienation Theory) : నాటకంలోని పాత్రలు ముందుకొచ్చి ప్రేక్షకులతో మాట్లాడుతూ రసానుభూతి నుంచి వారిని బయటకు తీసుకువచ్చే ప్రక్రియని "ఎలియనేషస్" అంటారు. బెర్టోల్ట్ బ్రెష్ట్ (Bertolt Brecht) దీనిని రూపొందించాడు. 1936లో ప్రచురించిన చైనీస్ యాక్టింగ్లో పరాయీకరణ ప్రభావాలు అనే వ్యాసంలో బ్రెచ్ మొట్టమొదటిగా ఈ పదాన్ని ఉపయోగించాడు.

6. జీవ నాటకం : జీవితాన్ని అనుకరించేది నాటకం. లోకంలోని సన్నివేశాలు సంఘటనల ఆధారంతో లేదా ప్రేరణతో నాటకాలు రాసి ప్రదర్శిస్తారు. ఈ ప్రదర్శనలు కాలానికనుగుణంగా మారుతూ ఉంటాయి. పూర్వకాలంలో రంగస్థలం అంటూ ప్రత్యేకంగా ఉండేవికావు. కాబట్టి వీధుల్లో నాటకాలు వేసేవారు. దాదాపు అన్ని ప్రదర్శనలు నేలపైనే జరిగేవి. కొంతకాలం గడిచాక నాలుగురోడ్ల కూడలిలోగానీ, ధనవంతుల ఇళ్ళముందుగానీ మట్టిని దిబ్బగా పోసి వెనుకవైపు తెరను ఉంచి మూడు వైపులా ఉన్న ప్రేక్షకులకు కనిపించే విధంగా ప్రదర్శనలు. జరిగేవి. దీనిని మొదటి నాటక రంగంగా భావించారు. ఆంగ్ల నాటక ప్రభావంతో కొంత మార్పు వచ్చింది. నిర్ణీతమైన కొలతలతో తాత్కాలికంగా గానీ, శాశ్వతంగాగానీ రంగస్థలాన్ని నిర్మించి మూడు వైపులా తెరలు కట్టి ప్రదర్శన ఇచ్చేవారు. రంగస్థలానికి అభిముఖంగా ప్రేక్షకులు కూర్చునేవారు. ఇది నాటకరంగంలో రెండవ దశ. దీనిని

ప్రొసీనియం థియేటర్ అంటారు. నాటకం రంగస్థలాన్ని వదిలి తిరిగి నేలపైకే వచ్చింది. దానిని ఆధునిక వీథి నాటకం అని అంటారు. ప్రొసీనియం థియేటర్ ఆధునిక వీథి నాటకం దశల మధ్యలో వినూతనత్వం చోటు చేసుకుంది. అదే ఎన్విరాన్మెంట్ థియేటర్ అంటారు.

............................

2. వీరగాధను పరిచయం చేసి వీరగాధను వర్గీకరించండి?

జానపద సాహిత్యంలో జానపద కవిత్వం ఓ ప్రధాన భాగమే జానపద కవిత్వంలో గేయ కథ గేయాలు అంతర్గా భాగాలు కదా గేయాలు వీరగాథలు ప్రత్యేకమైన విశిష్టతను వర్గీకరి ఉన్నాయి ఒక జాతి మానవత్వం ఆస్తినా హస్తిరత్నం వీరగాథల్లో పని ప్రతిబింబం ఉంటాయి మానవత్వం చరిత్ర వికాసం గురించి తెలియజేసి వీర గాధలను పరిశీలించాలని అవసరం ఉంది వీరగాథలు ఉన్న వ్యక్తి విభాగం కాకుండా ఒకే జాతి జీవిత జీవన విధానాన్ని సంస్కృతాన్ని తెలియజేయడమే సాధన సాధనలు.

వీరగాథలు అర్థ వివరణ: ఆంగ్లంలోBALLADS క మంది. భాగేయాలని ఇంతమంది పొంగాధాలని పెర్కొన్నారు. తర్వాత కేథా Mode Normative folk poetry G. 200mтоpo нетope Ballads Go & అన్నారు. వీర సంఘటనీలను ఆధారం చేసుకుని.

వారుల గురించి పెండబడ్ 30 సహిత వీరగీతాII విరగంధలం.

మంగాయలు – ఆర్యారు – వికాసాలం: వీరగాధల ఉత్పత్తి, శరతారు

మదారగ్రస్తమైనవి. దీని గురించి భిన్నాభిప్రాయాలు వ్యక్తికరించుద్దాం వ్యగ్యాక్యులు అతి ప్రాచీన కాలంలో జానమద సంఘంల చేత నంత్యంతో ఎంటు అనువుగా

జన్మించాయని పేర్కొన్నారు. కొందరు ఇతిహాసాల నుండి అద్భవించాయని మోర్కొన్నారు.
అది మానవ సంఘంలో మొదట ఊపిరి పోసుకున్న రసం వీరరసం. ప్రత్యేతి చిలా కన్ను తెంచి మృగదన నుండి వీడివడుతున్న మానవుడు ఆహార సంపాదన కొరకు మొదలుపెట్టిన బలప్రదర్శన తరసంతర కాలంలో నాయకత్వం నిలుపుకోవడం వరకు వచ్చింది. ఇది అది మానవునిలో జరిగిన వీరరసంవిర్భావం అతని చర్య తర్వాత గాథా రూపంలో గెసం చేయండి రండొచ్చు.
వీరగాథలు : 23స రితులు: పౌరుడైన నాయనే దీని అరాధించటం అతని మరణానంతరం కూడా అతనిని అనుసరించడం అనేది అనాటి రాజిల్లో గోప్తం అంగంగా భావించబడేది. వీరుల గురించి వీరపత్నుల గుర్చి వీరమాతల గుచ్చి కథలు కేథలంగా తర్వాత తరానికి అందింపజేసినవి వీరగాయల్.
వింధా నిర్వచనం: తంగిరాల వేంకట సుబ్బారావు నిర్వదినము :
జానపద గౌరవపము నుండి వీర రస ప్రధానముగా రేథను చెట్టును. సంచార గాయతే భిక్షవులచే పాంటుడు సరళ కథా గేయమే వీరగాథ..
మయోగాలలో మరగాథలు: ప్రపంచంలో డెన్మార్క్, ఫెరో ద్వీపాలు,
స్కోట్లాండ్, పోర్చుగల్, సిసిలీ ద్విగపం, స్పెయిస్ దేశాలలో వీరగాథలు చాలా ఎక్కువగా ఉన్నాయి. అన్నింటికన్నా గొప్ప మధిగా పేరు పొందినది స్పెయిస్ సంపుదాయనే పౌరగాథలు - అలా ప్రపచంలో కద్దిగాఖ, గొప్పగాతో విరగంధలు లేని దేగంలేదని చెప్పవచ్చు.
భారతదేగంలో వీరగాథలు: భారతదేగంలో రాంణలుస్, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర పంచాబు రాష్ట్రాలలో విరగాధలు కోకొల్లంగా ఉన్నాయి. మరగాంధం సంపదలో

డెన్మార్క్, స్పెయిన్ దేశాలతో పోల్చదగింది. రాస్ హింది సాహిత్య చరిత్రలో వీరగాథలకోశ ప్రత్యేక యుగా ఏర్పరచింది రాజసస్ మాండుకమే.

తెలుస్సు వీరగాయలు: భారతదేశంలోని వీరగాథా సంపదలో

రంగస్థానతో సంఘమానమైన రాష్ట్రం ఆద్రపదేశ్ వీరగాథలు తెలుగులో కోకొల్లలుగా ఉండటమే కాకుండా ప్రాగట్యం ను ప్రాచీనతలోను గుర్తించంగని పల్నాటి వీరగాథలు. ఇంటమయింది.

కథలు శ్రేణి. 12, 13 గీతాబ్ధ్యాల కాలనికే తెలుగు గడ్డపై మారం మ్రోగాయి. మన బాబ్బిరి తేథ ప్రపంచంలో వెళ్ళపై లెక్కించదం ! అత్యత్తమమైన పౌరగాథల్లోని జకేటిగా విమర్శరుల గుర్తింపును పొందింది.

5. వీరగాథలు – లక్షణాల గురించి వివరించండి.

వీరగాథా లక్షణాలు :

1. గేయ స్వరూపం : వీరగాథ గేయ స్వరూపంలో ఉంటుంది. అంటే ఇవి జానపద ఛందస్సులో పుట్టి గానయోగ్యంగా ఉంటుంది.

2. సరళచ్ఛందం : వీరగాథ మొదటి నుండి చివర వరకు ఒకే రకమైన ఛందస్సులో ఉంటుంది. వీరగాథల్లోని ఛందస్సు చాలా సరళంగా ఉంటుంది.

3. పునరావృత్తి : వీరగాథల్లో ప్రతి పాదం చివరగాని, ప్రతి ఖండం చివరగాని లేక అక్కడక్కడ ఒక పదమో, లేక పాదమో పదే పదే వస్తూ ఉంటుంది. దీనినే పునరావృత్తి అంటారు.

ఉదా : తందాన తాన తందాన వంటివి.

4. గానయోగ్యత : వీరగాథ దేశీచ్ఛందస్సులో ఉన్నప్పటికీ అవి పాడుకోవడానికి అనువుగా ఉండాలి. ఒక ప్రత్యేక పద్ధతిలో పాడబడడం వీరగాథా లక్షణమని నిరూపించబడింది.

5. కథాఖ్యానాత్మకం: వీరగాథలు గేయ స్వరూపంలోనే కాకుండా కథగా చెప్పబడే విధంగా ఉండాలి. దీనినే గేయాఖ్యానం, గేయకథ, కథాగేయం అని కూడా అంటారు.

6. నియమిత పరిమాణం: తెలుగు వీరగాథలను, పాడుకోవడానికి జానపదులు రాత్రి నియమాన్ని ఏర్పాటు చేసుకొన్నారు. సాధారణంగా రెండు మూడు రాత్రులకు మించి వీరగాథ ఉండరాదు.

7. యదార్థ సంఘటనా జన్యత్వం : ఏదైనా సంఘటన జరిగిన వెంటనే వీరగాథ పుడుతుంది. కాలక్రమేణా వాటిలో కల్పితాలు చోటు చేసుకున్నప్పటికీ వీరగాథ మూలం మాత్రం యదార్థంగా జరిగినదే.

8. స్థానికేతి వృత్తం : వీరగాథ సంఘటన జరిగిన స్థలంలోనే పుడుతుంది. స్థానికంగా మొదట ప్రచారం జరిగి తర్వాత క్రమంగా దేశమంతా వ్యాపిస్తుంది.

9. సామాన్య నాయకత్వం : వీరగాథలోని నాయకుడు ఇతి హాసాలలోని నాయకుల లాగా ఉండాలనే నియమం లేదు. సైరా చిన్నపరెడ్డి లాంటి మోసగాళ్ళు, సర్వాయి పాపన్న లాంటి బందిపోట్లు కూడా వీరగాథలో నాయకులుగా ఉంటారు.

10. వీర రస ప్రాధాన్యం : వీరగాథలు వీరరసానికి అధిక ప్రాధాన్యతని ఇస్తాయి.

11. కథా సారళ్యం : వీరగాథలు సామాన్య ప్రజలకు వినోద సాధనాలుగా ఉన్నాయి.

12. హఠాత్ప్రారంభం : వీరగాథలు నాటకాలలాగే సరాసరి కథ మధ్యలో ప్రారంభించబడుతుంది.

13. సంభాషణా సహితత్వం : వీరగాథలు కూడా ఇతిహాసాల్లాగే సంభాషణలను కలిగి ఉంటాయి. పాత్రలు మాట్లాడిన తీరు యథాతథంగా సంభాషణ రూపంలో వీరగాథల్లో ఉంటాయి.

14. వచన రాహిత్యం : సంప్రదాయిక వీరగాథల్లో వచనం ఉండదు. ఒక పాట రూపంలో ఉంటుంది.

ఉదా : పల్నాటి వీరకథలు, కాటమ రాజు కథలు,

15. విషాదాంతం : వీరగాథలన్నీ విషాదాంతంగా ఉండటం సాధారణ లక్షణం. వీరులు తమ శక్తి సామర్ధ్యాలను చూపి రణరంగంలో మరణించి వీర స్వర్గాన్ని అలంకరిస్తారు.

16. అభివర్ణిత పునరుక్తి: వీరగాథను పాడేటప్పుడు పాడిన ఖండికనే మళ్ళీ పాడి వారికి కథాకథన సంబంధమైన కొత్త ఖండికలను చేరుస్తుండటం వల్ల కథ ముందుకు నడుస్తుంది.

17. ఆశు కవనం – అప్రధాన కర్తృకం: వీర సంఘటన ఆధారంగా జనించే వీరగాథ ఆశువుగా పుడుతుంది. ఈ పాట ఆ ప్రాంతం మొత్తం ప్రచారమై ఇతర ప్రాంతాలకు పయనిస్తుంది. అందువల్లనే ప్రధాన కర్తలు అంటూ ఉండరు.

18. మౌఖిక సంప్రదాయం : వీరగాథ మొదట ఒక గాయక భిక్షువు చేత ఆశువుగా పాడబడుతుంది. దానిని విని మరొకరు, ఆ తర్వాత ఇంకొకరు ఇలా వీరగాథలు మౌఖికంగా సంక్రమిస్తూ ఉంటాయి.

19. బహుజన ఆదర పాత్రత లేదా జనరంజకత్వం: వీరగాథలు ఎంతో ప్రాశస్త్యాన్ని పొందటంవల్ల బహుజన అదర పాత్రత లేదా జనరంజకంగా ఉంటాయి. మనం ఏ

పల్లెకు పోయినా జాతరలు, తిరునాళ్ళకు పోయినా వీరగాథలు మారు మ్రోగుతుంటాయి.

20. పరాశ్రయ కవిత్వం : వీరగాథల్లో కథాఖ్యానాత్మక మవడం వల్ల ఆశు రచనలైనా అప్రధాన కర్తృకాలవడంవల్ల వీనిలో పరాశ్రయ గుణాలుంటాయి.

21. శైలీ, సారళ్యం : వీరగాథల్లో శైలి చాలా సరళంగా ఉంటుంది. ఛందస్సు సరళ దేశీ ఛందస్సులో ఉంటుంది. గానం ఎక్కువ రాగభేదాలు లేకుండా సరళంగా ఉంటుంది.

22. సాధారణ ప్రయోగాలు లేదా వారునువర్తనాలు: వీరగాథల్లో కథాగమనం ఆయా రసాలకు అనుగుణంగా ఉంటుంది. కొన్ని పడికట్టు పదాలు, వాక్యాలు, అలంకారాలు మళ్ళీ మళ్ళీ కనిపిస్తూ ఉంటాయి.

23. అనితర సాధ్యాలు : వీరగాథ కవిత్వం ఎంతో సరళమైనదని దీనిని ఎవరైనా రాయగలరని భ్రమింపరాదు. ఎంతటి మహాకవులైనా, జానపద సాహిత్యంపై ఎంతో అభిమానం కలవారు అయినా వీరగాథల్ని సృష్టించలేరు. ఇది అచ్చమైన ప్రజాకవిత్వం దేశం ఆత్మ దీనిలో ప్రతిఫలిస్తుంది.

ప్రాక్తన మానవ సంఘు నిరూపణం సిసిలీ, ఇంగ్లండు, స్కాట్లాండు, గ్రీసు, జర్మనీ, ఇటలీ, ఫ్రాన్స్ వంటి దేశాలలోని వీరగాథలన్నింటనీ పరిశీలిస్తే రాగద్వేషాలు సంఘటనలు పద ప్రయోగాలు ఒకే విధంగా కన్పిస్తాయి. వీరగాథలు అన్నీ కూడా ఏదో ఒక దేశానికి పరిమితం కాకుండా మొత్తం ఆర్యభాషా కుటుంబం వాళ్ళందరికీ సామాన్యమైన సంపదగా ఉంటుంది.

వసుదైక కుటుంబం నిరూపణ : వీరగాథల్లోని కథా వస్తువు ఛందస్సు, శైలి పాత్రలు పరిసరాలు మొదలైన విషయాలలో ప్రపంచంలోని వివిధ దేశాలు తమ తమ ప్రత్యేకతను చాటుకోవచ్చు. అయితే వీటన్నింటికీ మూలంగా ఉద్రేకాలు, రాగద్వేషాలు

కోట్లాటలు, సాహసాలు, అత్యాశలు అనే శాశ్వత వలయం ఉంది. ఈ వలయం ప్రపంచ మానవాళికంతా సహజమే. కాబట్టి ఏకత్వగుణంతో భాసిల్లటం వల్ల వీరగాథలు వసుధైక కుటుంబ నిరూపణ సమర్థులని చెప్పవచ్చు.

.....................................

6.బాలనాగమ్మ ఇతివృత్తాంతాన్ని రాయండి

జ॥ వీరగాథలోని బాలనాగమ్మ కథ ముఖ్యంగా యుద్ధాలకు సంబంధించినది. కవితాగుణంలోను, సుదీర్ఘతలోనూ ఇవి ఇతిహాస స్థాయిని చేరుకొని ఉంటాయి.

ఉదా : పల్నాటి వీరచరిత్ర, కాటమరాజు కథలు.

వీరగాథా చక్రాలకు ఒక చక్కని ఉదాహరణ పల్నాటి వీర చరిత్ర. వీరగాథా చక్రాలనే వీరగాథా వృత్తాలు అని కూడా అంటారు. తెలుగు వీరగాథల్లో పల్నాటి చరిత్రకే అగ్రస్థానం ఇవ్వబడింది. ఇది ప్రపంచంలో లభిస్తున్న వీరగాథల్లో అత్యంత ప్రాచీనమైనది.పలనాటి వీరచరిత్ర 12వ శతాబ్దానికి చెందిన వీరగాథ కావడం ఆంధ్రులు గర్వించదగిన విషయం, 41

పల్నాటి వీరచరిత్ర : పల్నాటి వీర చరిత్రను పల్నాటి వీరభారతం, ఆంధ్ర భారతం అని కూడా అంటారు. నాటి భారత సోదరుల వలె ఈ పల్నాటి వీర సోదరులు కూడా రాజ్యం కోసమే యుద్ధం చేస్తారు.

కార్తవీర్యార్జునుని వంశస్థుడైన అనుగురాజు తన రాజధానికై పాలమందాపురాన్ని వదిలి దక్షిణాపథానికి సైన్యంగా తరలివస్తాడు. పూర్వీకులు చేసిన బ్రహ్మహత్యాపాతక దోషాన్ని పోగొట్టుకోవడానికై నల్లజీడినూనె వస్త్రాలను ధరించి పుణ్యతీర్థాలలో సాన్నమాచరిస్తూ సాగుతాడు. కృష్ణానదిలో మునిగి లేవగానే అతని వస్త్రాలు తెల్లగా మారుతాయి. అక్కడ రాజు తన కూతుర్ని అనుగురాజుకు ఇచ్చి వివాహం చేసి

పల్నాడును రణంగా ఇచ్చి ఏలుకోవాలంటాడు. ఇలా అనుగురాజుకు మొదటి భార్య వల్ల నలగామ రాజు నరసింగరాజు ఝుట్టిరాజు పెరుమాళ్ళ రాజులు జన్మిస్తారు. రెండో భార్యకు పెనమల్ల, వినమిల్ల, బాలమల్లి, దేవాదులు జన్మిస్తారు.'

అనుగురాజు మంత్రి దొడ్డ నాయుడు, అతని కుమారుడు బ్రహ్మనాయుడు. అనుగురాజు తర్వాత నలగాముడు రాజై బ్రహ్మనాయుని మంత్రిత్వంలో రాజ్యాన్ని పరిపాలిస్తూ వచ్చాడు. అసాధారణ ప్రతిభా పాటవాలు కలిగి శక్తి స్వరూపిణిగా పేరుగాంచిన నాగమ్మ జిట్టగామాలపాడులోని రామిరెడ్డి కూతురు శైవమతానురక్తురాలు, వేటకు వెళ్ళిన నలగామునికి అతని పరివారానికి ఆతిథ్యమిచ్చి, ఏడు గడియలపాటు పరిపాలనాధికారాన్ని పొందుతుంది. అలా నాగమ్మ ఏడుగడియల పాలన వల్ల కోశాగారానికి అధిక ధనం చేకూరుతుంది. దానితో నలగామరాజు ఆమెను మెచ్చుకొని మంత్రిగా చేసాడు.

నాగమ్మ మంత్రి అవుతూనే బ్రహ్మనాయుడు మలిదేవరాయల పక్ష వాదుల పక్షం వహించి మాచెర్లను రాజధానిగా నిర్ణయించి వారితోపాటు వెళ్ళిపోతాడు. పెద్దమలిదేవుడు రాజుగా బ్రహ్మనాయుడు మంత్రిగా మాచెర్లను పరిపాలిస్తూ ఉంటాడు. మాచెర్ల రాజ్యాన్ని స్వాధీనం చేసుకోవడం కోసం నాయకురాలు నాగమ్మ చాలా ప్రయత్నాలు చేసి విఫలురాలవుతుంది. తుదకు బ్రహ్మనాయుణ్ణి మలిదేవాదులను కోడిపందాలకు ఆహ్వానిస్తుంది. ఓడిన వాళ్ళు 12 సం॥లు రాజ్యం వదిలి పోవాలన్న నిబంధనలతో ఓ పందాలు ఆడతారు. అక్కడ కపటోపాయంతో నాగమ్మ గెలిచింది. ఓడిపోయినందుకు బ్రహ్మనాయుడు, మలిదేవాదులు మాచెర్ల వదిలి మండాది అడవులకు వలస వెళ్తారు. అక్కడ వీరమేదపి అనే పట్నాన్ని

ఏర్పరచుకుంటారు. బాల మలిదేవాదుల గోధనం లంకన్న పోషణలో అభివృద్ధి చెందుతాయి.

కోడిపోరు పెట్టుకున్న నియమం ప్రకారం అరణ్యవాసం పూర్తి చేసుకొని తిరిగి తమ రాజ్యం తమకు ఇమ్మని మలిదేవాదులు దేవాదులు నలగామ రాజు వద్దకు అలరాజును రాయబారిగా పంపుతారు. అలరాజు నలగామరాజు కూతురు రత్నాల పేరిందేవికి భర్త కాని నాగమ్మ రాయబారాన్ని విఫలం చేస్తుంది. అలరాజు తిరిగి వెళ్ళుతున్నప్పుడు మార్గమధ్యంలో విష ప్రభావానికి గురై మరణిస్తాడు. యుద్ధం అనివార్యమవుతుంది. ఇరుపక్షాల వీరులు వీరకంకణాలు ధరించి యుద్ధానికి సిద్ధమౌతారు.

బ్రహ్మనాయుని ఇల్లాలు ఐతాంబ, కుమారుడు బాలచంద్రుడు. బాలచంద్రునికి మాంచాలతో వివాహం అవుతుంది. కాని అతడు సాని సచ్చాయి దగ్గరే కాలం గడుపుతూ స్నేహితులతో బొంగరాల ఆట ఆడుతూ ఉంటాడు. ఒకనాడు అతని బొంగరం తగిలి దెబ్బతిన్న కోమటి అన్నమ్మ బాలచంద్రుణ్ణి తిడుతుంది. "పొగరెక్కి ఉన్నావు తండ్రులతో కార్యంపూడి యుద్ధ రంగానికి పోరాదా? అంటూ మందలిస్తుంది. కనువిప్పు కలిగిన బాలచంద్రుడు తల్లి ఆశీస్సులను తీసుకుని భార్య మంచాల వద్దకు వెళతాడు మంచాలా భర్తను యుద్ధరంగంలో విజయుడవు కావాలని వీరతిలకం దిద్ది యుద్ధానికి పంపుతుంది.

యుద్ధంలో బాలచంద్రుడు విజృంభిస్తాడు. వీర సింహరాజు తల నరికి రత్నాల పేరిందేవి ప్రతిన నెరవేరుస్తాడు. అభిమన్యుడిలా గాయపడి వీరమరణం పొందుతాడు. మలిదేవాదులూ వీరస్వర్గం పొందుతారు. బ్రహ్మన్న దాటికి నలగాముడు, నాగమ్మ శరణు కోరుతారు. యుద్ధం ముగుస్తుంది. మిగిలిన నలగామునికి బ్రహ్మన్న పట్టం

కట్టి తపోవనాలకు వెళ్ళిపోయాడు. ఈనాటికి కూడా మాచెర్లలో వారి పేరిట వీరదినోత్సవాలు పల్నాడులో జరుగుతూ ఉంటాయి.

.......................

7.సత్యహరిశ్చంద్ర నాటకమును సంక్షిప్తంగా వివరించండి.

జ॥ ఉపోద్ఘాతం : పౌరాణికం : క్రీ.శ.1901-1920 వరకు తెలుగు నాటక రచనా ప్రయోగములకు సంబంధించిన అనేక శాఖలు పరిపుష్టమైనవి. ఈ కాలంలో స్వాతంత్ర్య పౌరాణిక నాటకములు ఎక్కువ వచ్చినవి. చిలకమర్తి లక్ష్మీనరసింహంగారి గయోపాఖ్యానం, ప్రసన్నయాదవం, పారిజాతాపహరణం, ప్రహ్లాద చరిత్రం రచించి ప్రఖ్యాతి గాంచిరి. పానుగంటి లక్ష్మీనరసింహంగారు విప్రనారాయణ చరిత్ర, రాధా కళ్యాణ రాఘువము వంటి ప్రఖ్యాత నాటకములను రచించి ఆంధ్రా షేక్స్పియర్గా ప్రసిద్ధి చెందెను. వీరి కంఠాభరణము తెలుగులో హాస్యనాటక రచనలలో అగ్రగణ్యమైనది. మిక్కిలి ప్రసిద్ధి చెందినది. ఇందలి పద్యములు శాశ్వతంగా నిలిచిపోయినవి. బలిజేపల్లి లక్ష్మీకాంతం గారి సత్యహరిశ్చంద్ర నాటకము ప్రసిద్ధమైనది. ఇందలి ఒక్కొక్క పద్యము ఒక్కొక్క రత్నం.

సత్యహరిశ్చంద్రీయం : బలిజేపల్లి లక్ష్మీకాంతం:

బలిజేపల్లి లక్ష్మీకాంతం కవి

విరచిత ప్రఖ్యాత నాటకం సత్యహరిశ్చంద్రీయము సత్యనిష్టకు నిలిచి దారాసుతులను తనకు తాను అమ్ముడై నిలిచిన సత్యహరిశ్చంద్రునిగా పేరు గాంచిన అయోధ్య చక్రవర్తి ఇనవంశోద్భవుడు హరిశ్చంద్రుని కథను నాటకంగా హృద్యంగా మలిచాడు బలిజేపల్లివారు. బలిజేపల్లి లక్ష్మీకాంత కవి బాపట్ల దగ్గర ఇటికలపాడు గ్రామంలో

పుట్టారు. వీరి తల్లిదండ్రులు ఆదిలక్ష్మమ్మ, నరసింహశాస్త్రి. వీరు మేనమామ భాగవతుల చిన్న కృష్ణయ్యగారి ఇంటిలో ఉండి చదువుకున్నారు.

హరిశ్చంద్రుడు పౌరాణిక హిందు రాజులలో బాగా ప్రసిద్ధి చెందినవాడు.

హరిశ్చంద్రుడు అయోధ్యకు చెందిన పేరుగాంచిన సూర్యవంశ (ఇక్ష్వాకువంశ, అర్కవంశ, రఘువంశ) రాజు సత్యవ్రతుడి కొడుకైన అతడు ఎప్పుడు నిజమే పలకాలని అబద్ధము చెప్పకూడదనే నియమము కలిగినవాడు తనకు పేరు తెచ్చిపెట్టిన తన సత్యనిష్ట వలనే తాను ఎన్నో కష్టాలు ఎదుర్కోవాల్సి వచ్చింది.

అతని ప్రస్తావన ఐతరేయ బ్రాహ్మణం, మహాభారతం మార్కండేయ పురాణం ఇంకా దేవీ భాగవత పురాణం వంటి అనేక పురాణాలలో కనిపిస్తుంది. వీటిల్లో కల్లా అందరికీ తెలిసిది మార్కండేయ పురాణంలో ఉన్న కథ. ఈ పురాణం ప్రకారం హరిశ్చంద్రుడు తన రాజ్యాన్ని విడిచి, తన కుటుంబాన్ని అమ్మి స్వయంగా బానిసగా అవ్వటానికి సైతం ఒప్పుకుంటాడు. అంతా విశ్వామిత్ర మహర్షికి ధనం ఇస్తానన్న మాటను నెరవేర్చడానికి పూనుకున్నాడు.

హరిశ్చంద్రుడు ఇక్ష్వాకు వంశములోని ప్రముఖ చక్రవర్తి సత్యాన్ని జీవిత సంకల్పంగా భావించిన వ్యక్తి విశ్వామిత్రుని వద్ద జరిగిన వాదనతో అతను ఇవ్వవలసిన సొమ్ము కొరకు బార్యను అమ్మి కాటికాపరిగా పనిచేసి తన సత్య సంధతను నిరూపించి చిరకాల కీర్తికిరీటాన్ని సంపాదించాడు.

ఒక చక్రవర్తి ఇతని తండ్రి త్రిశంకువు భార్య చంద్రమతి కొడుకు లోహితాస్యుడు. మంత్రి సత్యకీర్తి ఇతడు మహాసత్యసంధుఁడు. ఒకనాడు దేవేంద్రుడు సభాంతర్మద్యమ్మున కొలువు తీరి ఉండి అప్పుడు ఆచట ఉండిన మహర్షులను కని ప్రపంచమున తాము

ఎఱిఁగినవారి లోపల సత్యసంధుఁడు ఎవడు అని ప్రశ్న వేయగా వసిష్ట మహర్షి హరిశ్చంద్ర అని పలికెను. ఆ మాటకు విశ్వామిత్రుడు సహింపక హరిశ్చంద్రుడు అంత సత్యసంధుడా అతనిని బొంకించెదను చూడుము అని శపథము చేసి అతనికి పెక్కు ఇడుములు కలుగచేసెను. అది ఎట్లనిన తొలుత ఇతని రాజ్యమును దానరూపమును పరిగ్రహించి అనంతరము అంతకు ముందు ఇతడు తన యజ్ఞమునకై ఇచ్చునట్లు వాగ్దత్తము చేసి ఉండిన ధనమును ఇమ్మని నిర్భందించి వానికి ఇతని భార్యను అమ్మించి చండాలుని కొలునట్లును, స్మశాన భూమియందు వసించునట్లును చేసి ఇతని కొడుకును పాములచు కరిపించి చంపి ఆవల నిరపరాధి అయిన ఇతని భార్యపై శిశుహత్యా పాతకమును మోవచేసి ఆమెను శిక్షార్హురాలు అగునట్లు చేయించి ఎట్లును బొంకింప నేరక పోయెను. కడపట తన ప్రయత్నము ఎల్ల వ్యర్థములు అయిపోగా రుద్రాది దేవతలు ఈ హరిశ్చంద్రునికి ప్రత్యక్షము అయి ఇతని కొడుకును బ్రతికించి మరల మునుపటియట్ల రాజ్యాధిపత్యము వహించునట్లు అనుగ్రహించారు.

అప్పుడు విశ్వామిత్రుడు తాను తీసికొన్న రాజ్యమును ఇచ్చి బహుకాలము శ్రమకు ఓర్చి తపస్సు చేసి అర్చించిన మహా పుణ్యఫలమును ఇతనికి ధారపోసి చిరకాలము రాజ్యపదస్థుడవై సత్యహరిశ్చంద్రుడు తన విఖ్యాతిని ఒందుము అని ఆశీర్వదించి చనియెను

కనుకనే సత్యమునందు హరిశ్చంద్రునికి మించినవారు లేరు అని జగద్విఖ్యాతి కలిగి ఉన్నది.

ఇట్లు విశ్వామిత్రుడు కారణము లేకయే హరిశ్చంద్రుని మిగుల ఇడుములు పెట్టినందుకై వసిష్టుడు ఆతనికి శాపము ఇచ్చెను. అందుకు విశ్వామిత్రుడు ఆతనికి

ఆజీలు అగునట్లు ప్రతిశాపము ఇచ్చెను. ఇట్లు ఇద్దరును మాత్సర్యమున శపించుకుని పోరాడుచు ఉండు నవసరమున బ్రహ్మవారిని శాంతవచనములచే అనునయించి వారి పోరాటమును ఉడిపి వారి పూర్వరూపములను మరల వారికి ఇచ్చి ఇరువురకును మైత్రి కలుగజేసి పోయెను.

హరిశ్చంద్రుని కథను సత్యహరిశ్చంద్రీయము అనే నాటకంగా హృద్యంగా మలిచారు. బలిజేపల్లి లక్ష్మీకాంతం వారు ఈ నాటకాన్ని బలిజేపల్లివారు 1930 సంవత్సరంలో ఉప్పు సత్యాగ్రహం సమయంలో కారాగారవాస సమయంలో రచించాడు.

.....................................

9.కన్యాశుల్కం ఇతివృత్తాంతాన్ని యదార్థాన్ని పాత్ర

జ|| మోసము, కుట్ర, లంచగొండితనము, స్వార్థపరత్వము, సత్యభూషణము, కుయుక్తి కూటసాక్ష్యము, ఎవరి దగ్గర వారి మాటలాడి తప్పించుకోవడము. అన్నింటికీ మించిన శీలరాహిత్యము మొదలైన అవినీతులకూ, ఆశ్రమాలకూ ఆటపట్టయిన సంఘాన్ని అటువంటి సంఘం చేత సులభంగా మోసపోయే అమాయక వ్యక్తులనూ కలిపి ఒక గొప్ప నాటకం వ్రాశారు అప్పారావుగారు! అదే కన్యాశుల్కం. కన్యాశుల్కం నాటి సంఘ దుర్నీతికి ఒక గొడ్డలి పెట్టు. ఈ నాటకానికి ఆనాడు మిక్కిలి వ్యవహారంలో ఉన్న ముసలి పెండ్లికొడుకుల దగ్గర శుల్కం తీసుకొని ముక్కు పచ్చలారని ముగ్ధ కన్యలను ఇచ్చి పెండ్లి చేయడమనే ఘోర దురాచారం వెన్నెముక వంటిది. ఇంక ఈ దురాచారానికి బలిపశువులై పోయిన అమాయక స్త్రీలు సమాజంలోని దుష్టులను తట్టుకోలేక అవినీతికి పాల్పడడము వాని వలన ఉత్పన్నమయ్యే అసహ్య సంఘటనలు, ఘోర ప్రమాదాలు, సంఘాన్ని అధః

పాతాళానికి త్రోసివేసే భయంకర పరిణామాలు ఈ నాటకంలో అడుగడుగునా మనకు కనిపిస్తూనే ఉంటాయి.

అయితే అప్పారావుగారి అప్రతిమాన రచనా శిల్పచాతుర్యం చేత ఎంత అసహ్యమైన సంఘటనైనా, ఎంత భయంకర ప్రమాదమైనా నవ్వులలో తేలి మరుగు పడుతుంది. అంత సూక్ష్మమైన వ్యంగ్య పద్ధతితో కూడిన సున్నిత హాస్యంతో ఆనాటి దురాచారాలపై వారు పుంఖానుపుంఖాలుగా రచనా బాణాలు గురి తప్పకుండా విడిచారు. అదే గురజాడవారి రచనలో ఉండే అద్భుత శిల్పం.

నిజానికి కన్యాశుల్కంలోని పాత్రల వంటి వ్యక్తులు కొంచెం అటుఇటుగా ప్రతి కాలంలోను ఉంటారు. అయితే అప్పారావుగారి కాలం నాటికి మన తెలుగుదేశంలో ఉన్న అవిద్య, అజ్ఞానము, సంస్కార విహీనత, మూఢ విశ్వాసాలు, దురాచారాలు ముఖ్యంగా ఆంగ్లేయ విద్య ఇంకా అంతగా వాడుకలో లేనందువల్ల వ్యాపించి ఉన్న అనాగరికత మొదలైన వాటి మన లుబ్ధావధాన్లు అగ్నిహోత్రావధాన్లు రామప్పంతులు మొదలగు పాత్రల స్వభావాలు మనకీ నాగరిక కాలంలో మరీ మోటుగా కనబడవచ్చు కాని నాగరికతకు పేరు మోసిన ఈ కాలంలో తడి గుడ్డలతో గొంతులు కోసే రకంగా ప్రబలమైన చెద్దన్యాయం సున్నితంగా రెండో కంటికి తెలియకుండా సంఘంలో గుట్టుచప్పుడుగా జరిగిపోతున్నది.

అయితే ఈ నాటికి చెడ్డ న్యాయానికి కారణభూతులైన వ్యక్తులంతా ఆంగ్లేయ విద్యను అభ్యసించి మహాప్రజ్ఞావంతులై, పెద్ద పెద్ద పదవులలో ఉండి సాటి మానవుడి క్షేమాన్నే కాదు. తమ స్వార్థానికి అడ్డువస్తే తోటి మానవుడినే నాగరిక పద్ధతుల్లో నల్లిలాగ  నలిపి పారేస్తున్న వారవడం చేత ఈ సుకుమార రూపభయంకర అవినీతి పిశాచ విహారానికి ఎక్కడా అంతూపొంతూ కనబడ్డం లేదు.

కన్యాశుల్కం ఆనాటి సంఘజీవిత సర్వస్వమని పఠితలకు వేరే చెప్పనక్కరలేదు కదా! అనేక జాతులు వృత్తులు, దృక్పథాలు, భావ సంఘర్షణలు, దురాచార పరిణామాలు వాటి వాటి సహజ రూపంలో, సహజమైన భాషలతో ప్రవర్తనలతో కళ్ళకు కట్టినట్లు అందులో చిత్రించబడ్డాయి. ఆనాటి సంఘ ప్రవృత్తికి "కన్యాశుల్కం" అద్దం వంటిది.

అలాంటి సంఘంపై కవికి గల జాలి, ప్రేమ, ఆదరాభిమానాలు "నాసంఘం ఇంత హీనంగా ఉన్నదే. దీన్ని నా చేతనైనంత వరకూ ఉద్ధరిద్దా"మనే దీక్ష కవిచే అంత గొప్ప నాటకాన్ని సృష్టింప చేసింది. అప్పారావుగారు సహజంగా ఒక గొప్ప ఉదాత్త వ్యక్తి. ఆయన తనంతట తాను వెలుగుబాటలోకి నడవడమే కాక తనతోటి తెలుగు సోదరులను కూడా వెలుగులోకి తీసికొని వెళ్ళాలని ఆ మహాకవి పడిన ఆవేదన తాపత్రయమే ఆ మహానుభావుడి రచనల రూపంలో పొంగులు వారి తెలుగువారి సహజరంగు జీవనంతో కలిసి పరవళ్ళు త్రొక్కింది. స్వతహాగా ఆవేశపరులైన తెలుగు వారికి ఆవేశరహితమైన సహజ ధోరణిలో కన్యాశుల్కాన్ని రచించి సమాజానికి హితవు చెప్పారు అప్పారావుగారు.

అందులోనూ కన్యాశుల్కంలోని స్త్రీ పాత్రలు చాలా ఉద్రేకరహిత పాత్రలు దుర్వృత్తిలో ఉన్న స్త్రీ పాత్రలను చదువుతూ ఉన్నా పాఠకులకెటువంటి భావోద్వేగము వికార ప్రవృత్తి కలుగనంత సహజంగా పాత్రచిత్రణం చేశారు. కన్యాశుల్కంలోని మగ పాత్రలన్నీ ఒక్క సౌజన్యారావు పాత్ర తప్ప ఆ కూట ప్రవృత్తిలో స్వార్ధం కోసం సమాజాన్ని వేటాడిన ఆర్భాటపు పాత్రలే స్పాత్రలమాత్రం చాలా వరకు స్వచ్ఛశీలమూ, అమాయకత ధనంగా గలిగిన మేలి పాత్రలవడమే కాక, ఎంత అమాయక పాత్రలో అంత ఉదార స్వభావము కల పాత్రలు కూడా అయి ఉన్నవి.